
[ఈ వారపు పెద్ద కథ]

★ ఆరాధ ★ సఠతంతం ★

కీ. శే. పూడిపెద్ది వెంకటరమణయ్య



స్వామివారి వద్ద నుంచి మక్కువ. ఏ రహస్యమున్నా ఆమెకు చెప్పి తీరాలి.

ఇంతకూ, ఈ సన్యాసి ఎవరు? సన్యాసికి!

అతడు శాస్త్రవస్త్రాలంవల్ల సన్యాసి కాడు, సన్యాసి పుట్టుసన్యాసి. వాని పేరే అంత. వానిది మంచి భూతదయ. తాను శ్రమపడేవాడు కాడు; ఇతరులు శ్రమపడితే చూచి ఓర్చుకోలేకపోయేవాడు. బద్ధకమూ ఉంది. ఒళ్ళువంచి పనిచేసే స్వభావంగలవాడు మాత్రం కాడు.

పల్లెటూరి జీవనం. వ్యవసాయం నియమిత వృత్తి. ఏలాంటి భూమి పొలానికి వెళితే ఎద్దుల బాధ్యత. అలవాటుచొప్పున వాని అనుసరించి

నాగలి వెనుక నడచేవాడుగాని, తాత్పర్యం చేయవలసిందీ కూడా విస్మరించేవాడు. ప్రొద్దు క్రుంకే దాకా క్రోవెలిగోయ కొట్టుకొంటూ వాతి తలపోతలలో బడి, గొంతెత్తుకోర్కెలు కోవలు గట్టుకొని పక్షులతోపాటు, తానూ తన గూటిని చేరుకొనేవాడు.

అప్పుడడుగుతుంది కామడు, అనుగమూ మరి? "ఏమండీ? ఈరోజున ఎంత మేర దున్నారు?" అని. ఆమె అనుకుంటే, సన్యాసి "ఎవరు?" అని ఎదురుప్రశ్న. "మీరే" అంటే అదేమో అని అర్థంలేని జవాబు. ఒకొక్కనాడు నిర్లక్ష్యాన్ని చూచి నొచ్చుకునేది; ఒకొక్కనాడు నవ్వుకునేది కాముడు.

శ్రద్ధతో ప్రతి దినమూ సాగించుకొని పని చేసేవాని భూమి పండదు; అక్కర ఫలితం ఉండదా? అదే జీవనోపాధి అయినప్పుడు దారిద్ర్యం ఇల్లు తొక్కుకొని రాదా? పెంచుకొని మరీ వస్తుంది. పీటలెక్కి కూర్చుంటుంది.

కాళ్లు అశ్రద్ధగా నడుస్తున్నప్పుడు, ఎక్కడో పాదంలోనూ గింజంతమేర తడియుకుండా ఉండిపోయిందని, దాని ప్రవేశించేదట ఒక మహాపురుషుని జీవితంలో. శ్రద్ధ ప్రధానం అని చెప్పడానికి మన పురాణికులు ఉల్లేఖించిన ఉదంతం అనుకోండి.

పూటుబత్తెం; పుల్లవెలుగూను. ధాన్యపు గింజలింకా పున్నాయి. దంచి ఉడుకబెట్టేది కాముడు. తోటకూరా బచ్చలికూరా ఎంతకని తింటారు? అలాగే శాంతంగా ఆదరణగా ఉన్నదేదో ఉడుకబెట్టి పడేసేది కాముడు. కాముడు సంసారి ఇల్లాలు.

సన్యాసికి మాత్రం సంతుష్టి తక్కువే. కడుపు నిండనులోదం వానికి కిట్టదు. జాలిగా కాముడు వైపు చూచేవాడు.

"పాపం! పాత చీరా, వాలికలయిపోయిన రవికా, ఖిలుంమరకల రాగిపట్టెల చేతులూ, తుప్పదేరిన తలకట్టూ, తొట్రుబడే చూపులూ!

---

ఆ ర ం ద ు ం ర *

కాముడు! నా కాముడు! నా సర్వస్వం నా సాధ్వి! నా శాంతవిగ్రహం! నా సౌశీల్య నిలయం! కాముడు కొక్కు కట్టి రవిక! తెల్లని కోక! చేతులకొక మురుగుల జత! మెడలో ఒక దండ! ఆఁ! ఎలాగు వస్తాయి? అయ్యో! ఏవీ! తలకు నూనే లేదే! ఒళ్లు తోముకుందికి సబ్బే లేదే! అబ్బ! నా హృదయంలో ఎంతజాలి రేగుతూంది! నీడలా ఇంట్లో ఆమె కదులుతూవుంటే, ఎన్నెళ్ళయిందో, కాముడు నా గూట్లో చేరి! మునుపెన్నడూ ఆమె నాకింత దీనంగా కనబడలేదు; నా కళ్ళు రెంటా ఒక్కుమారుగా జల్లున నీరూరుతూంది. కాముడు! కాముడు!"...

వేడి ఆవిరిలాగు వాని తలలోనో, హృదయంలోనో, కాదు, శరీరమంతటనూ, పరిసరాలూ, ప్రపంచమంతా, ఏదో రేగి దీనంగా కనబడుతూంది. ఏం చెయ్యడం? కీళ్లూడిన బొమ్మలాగు కూలబడ్డాడా అరుగుమీద.

"కాముడు; నా కాముడు! నా సర్వస్వం, నా జీవితం, నా జీవనం! నాలో లీనమయిపోయిన కాముడు. అబ్బ! చూడలేనా దైన్యం—చూడలేను! నా అభిమాన నిధానం—నేను చూడలేని దానిగా! అలాగే! ఇంత నిస్సహాయంగా, ఇంత నిర్మొహమాటంగా, ఇంత కఠినంగా, ఇంత సోమరిగా ఇలా నేను పడివుండాలా? ఎలా వస్తుంది? ఏది మూలం? ఆమెకు నామీద అపరిమిత ప్రేమ. నాకు ఆమె పంచప్రాణాలూను. మే మిద్దరం అన్యోన్యం అలముకొనిపోయి జీవయాత్ర నిరాఘాటంగా సాగించతుండా, అయ్యో! ఈ అడ్డేమిటి? దేనివలన కలుగుతూందిది? లేమి! దయ్యం. దయ్యమునకొక రక్షరేకు. పిశాచం. పిశాచమునకొక్క వేదబుక్కు, ఈ నా చేతులు వ్రేళ్ళజిగి తప్పి వ్రేలాడినవే! ఉపకరించని ఊచలయిపోయినవే!

ఏమి చేయాలి ?

యాచన !

ఛీ! యాచించి కాముడు నలంకరించడమా? నా చేతులార నేను సంపాదించిన ధనము కావాలి గాని; యాచకుడు, మృతజీవి. యాచన మృతి కంటె అధమం. ఇచ్చే దమ్మిడెవడు? మూసిన పిడికిలి తెరచినవాడెవడు? భ్రమ! వట్టి భ్రమ! అంతే!"

తలపులా తీగలయి చీపర పాపరగా తరుముకొని వస్తున్నాయి. కబంధహస్తాలాగు కొనలు చాచి వాని హృదయాన్ని అంకించుకొంటున్నాయి. ప్రేమచేత విడబారిన హృదయాన్ని ఇనుపవ్రేళ్లతో పిసికేస్తూంది హృదయాని దారిద్ర్యం.

"ఛీ! అవతలకు పో! నీకిక్కడ చోటు లేదు! అన్నిటికీ నీవు లేదని మారుచెప్పినప్పుడు నీకిక్కడ చోటులేదని చెప్పిన నన్ను నీవు మెచ్చుకో!" సన్యాసికి చెవులలోనుండి వేడి గాడ్పు వచ్చినది. ముక్కుపుటలు ముడిగిలిపోయినవి. పెదవులెండి చీటలువారినట్లయినది. ఏదో వడకు గద్గదికగా కంఠంలో కదలింది.

"ఆఁ! తాళు, తాళు! నీవే నా కెదురుతిరుగుతున్నావా? నిన్నలయించతాని కష్టపడకే. ఇంత హృదయావేదన నాహ్వానించుకొంటున్నాను. అందులోనే మగ్గుతున్నాను. నీవే నా కెదురు తిరిగినప్పుడు నిన్నిక మన్నించను" అంటూ నిలువునా కంపించే తన శరీరాని కలయచూచేడు సన్యాసి మండే కన్నులతో. రెప్పలల్లార్చి ఆలోచన కొరకు కాకాళిం చూచేడు.

ఆకాశాన చుక్క మిలమిలా మెరసింది. వజ్రం, వాని మనోవీధిలో మిలమిలా మెరసింది. "ఖరీదు! ఎంత ధనము! ఎన్ని వస్తువులు! ఎన్ని సౌకర్యాలు! కాముడప్పుడు నిండుగా, వికసించిన పువ్వులాటి తన ముఖాని నా వక్షాన అదుముతుంది! అంతేనా? కొన్నివేలు! రూపాయిలు! తెల్లని క్రొత్త రూపాయిలు! బలే!"


... ... ...

పడుకున్నాడు సన్యాసి. నిద్రేమిటి పడుతుంది? అట్టుడికిన ట్లుడుకుతూంది మనస్సు. "ఏదయినా పనిచేసి ధన మార్జించు" అన్న గీతం పాడుతున్నాయి వాని శరీర రక్తనాళాలన్నీ వేడివేడి రాగంతో టిక్కు-టిక్కు లయతో.

మాంగన్న-రూపాయిల చప్పుడు-

ఉలికిపాటు. త్రుళ్ళిపడిలేచి మంచం నడుమను కూర్చున్నాడు సన్యాసి.

"కాముడూ" అని పిలువబోయి, నిరాశగా పాగిలి నిశాగర్భంలో ఒదిగిపోయాడు. లేచేడు- ఇల్లంతా అలంగం తిరిగేను- మూసివున్న కిటికీ




నౌకాములతో కాగితపు ద్రవ్యము సులభముగా ఒక తావునుండి మరియొక తావునకు తీసికొని పోవుటకు అనుకూలముగా నున్నవి. అయితే, రాకపోకలసాధనములు అభివృద్ధియై, వ్యాపారము విస్తరించుట చేత దూరప్రదేశములనుండి పైకమునిచ్చుట పుచ్చుకొనుటలు జరుగవలెను. పైకమును ఎల్లప్పుడు మనిషిద్వారా పంపుట సాధ్యముకాదు. కనుక, అంతకంటె భద్రమైనట్టియు, సులభమైనట్టియు మార్గమును కనుగొనవలసియుండెను. ఈ క్లిష్టపరిస్థితి నెదుర్కొనుటకై హిందూదేశపు సాహుకార్లు బిల్సు ఆఫ్ ఎక్సుచేంజి లేక హుండీలను సృష్టించిరి. పేర్కొనబడిన మనిషికి ఏదో ఒక మొత్తమును చెల్లించవలసినదిగా నిర్దిష్టమైన వర్తకుని కోరు ఒక పత్రమే బిల్ ఆఫ్ ఎక్సుచేంజి లేక హుండీ అనబడును. క్రమేణా వీనికి బదులుగా యిప్పుడు సాధారణముగా వాడుకలోనున్న చెక్కులు, డ్రాఫ్టులు అమలులోనికి వచ్చెను. వస్తువునకు బదులు వస్తువు నిచ్చునట్టి ప్రాచీనపద్ధతితో పోల్చిచూచినపుడు, ఇప్పుడు ఎంత ఔన్నత్యస్థితికి వచ్చితిమి! ఈనాడు మీరు హిందూదేశములో లేక ప్రపంచములో నెక్కడనైనను సరుకులను కొని, ప్రఖ్యాతిగాంచిన బ్యాంకు పేరిట చెక్కునుగాని, డ్రాఫ్టునుగాని యివ్వవచ్చును.

దాచిపెట్టుకొనుటకూడ చాలా సురక్షితమైనదిగాను, లాభకరముగాను ఉన్నది. మీరు సెక్యూరిటీల (హామీ పత్రముల) నైనను కొనవచ్చును, లేక బ్యాంకులలో ధనమును దాచుకొనవచ్చును. కాని, నేడు నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లలో అన్నిటిలోకన్న యెక్కువైన లాభమున్నదనియు, పరిపూర్ణమైన భద్రత కలదనియు ప్రతి మంచి వ్యాపారస్థునికి తెలియును. గడువు నాటికి నూటికి 50 వంతులు అధికమగును. అనగా, ప్రతి రూ. 10 లు, 12 సం॥ల తర్వాత రూ. 15 లు అగును. వడ్డీమీద ఆదాయపు పన్ను లేదు. మీరు ఇప్పుడు 5 రూపాయలు మొదలు 15,000 రూపాయల వరకు ఏ మొత్తమునైనా పెట్టుబడి పెట్టవచ్చును. కొద్ది మొత్తములను దాచుకొనగలవారు 4 అణాలు, 8 అణాలు, 1 రూపాయి సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. సర్టిఫికేట్లను యిప్పుడు 18 నెలల తర్వాత రొక్కముగా మార్చుకొనవచ్చును. (5 రూపాయల సర్టిఫికేట్లకు 12 నెలలు).

ముందు అవసరములకు దాచుకొనుడు
# నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను కొనుడు
ఇది జనాదరణనుపొందిన పెట్టుబడివిధానము

పోస్టాఫీసులలోను, గవర్నమెంటు వారిచే నియమింపబడిన అధికారముపొందిన ఏజెంట్లవద్దను, సేవింగ్సు బ్యూరోలలోను దొరుకును.

తలుపు తెరచేడు- ఆ నిస్సహాయత, ఆ ఒంటరితనం, వెలిబుచ్చలేని ఊహాల అలజడి, ఆ నిశ్శబ్దం, ఆ నిశాకాశిన్యం, నిద్రాసక్తమయి తన్ను నిర్లక్షించిన ఆ లోకం!

"అరెరే! హాయిగా నిద్రపోతూంది పాడు లోకం- నేనిలా పడుతూన్న యీ వేదన ఏ ప్రాదేశమాత్రమయిన గుర్తించిందా? శబ్దించని ఈ నా హృదయకల్లోలం వినే దాత యెవడు? కిటికీలకు కనుపాపలున్నవా?

దైవమట! ఏమిటది? తెలియనిదా? తెలియునదా? ఉన్నదా? లేనిదా- ఉండి, అది నాకు చేసే సహాయమేమిటి? ఈ శరీరమా? ఇసీ! దీని యందు మోహం పోయింది నాకు- దీనిని కొలిమి చొప్పించడానికి సిద్ధంచేసేను. సమ్మెటపోట్లకు సంసిద్ధంచేసేను. ఏదీ దైవం? ఏమి వింది? ఏమి సమాధానం చెప్పింది. కాముడు! నా కాముడు!"

ముంగురులు గట్టిగా కుడిచేతి పిడికిటబట్టి కుదుళ్లు పటపటలాడేదాకా లాగికొన్నాడు. సళిపీదాకా పండ్లు దగ్గరా నొక్కుకొన్నాడు. గళశాలుబ్బి కన్నులరక్తం చిమ్మేదాకా ఊపిరి బిగబట్టి విడిచేడు. ఓడిపోయిన వస్తాదులాగు అలయికతో దడదడా ఊర్పులువిస్తూ తల కిటికీగూటిలో ఆని కన్నులు మూసుకొన్నాడు.

భగ్గుమన్న కన్నులు బాహాటంగా రెప్పల తొలగద్రోసి కిటికీలోనుండి వచ్చు గాలిపొరలను వరిస్తున్నాయి. నీలాకాశం దూరంగా-ఆ ఎలక్ట్రిక్కు దీపకాంతిలో నీడలాగు కనబడుతూన్న దేవాలయం. ంతో దూరంగా కనబడిందా దేవాలయం వాని కన్నులకప్పుడు. ఎంతో చేరువగా కనబడింది. నిదానంగా మనస్సు నదలించికొని ఆ దేవాలయ శిఖరం చూచేడు సన్యాసి. సాహసంగా క్రొత్తబలంతో తలయెత్తేడు. నిటారుగా నిలచేడు. వాని కన్నులు వింతగా మెరుస్తున్నాయి. తన ఊహా ఎవరో వెనుకనుండి చదువుతూన్నట్టు తలత్రిప్పి చూచేడు.

ఆ చిన్న దీపపు వెలుగులో, అమాయికప్రముఖ కళతో, మూసికొన్న కన్నులలోనుండి ముగ్ధత్వం చూస్తూంది కాముడు. "కాముడు! నా కాముడు!" బిరబిరా వెళ్ళి ఆమె తలదగ్గర మోకాళ్ళబడి తల వంచి ఆమె నొసలు ముద్దుపెట్టుకోపోయాడు.

మా టా మం తీ....



"కోమలా! నా చిట్టి మరదలా! నిన్ను చూసినప్పుడల్లా దేశంలోని కరువూ, క్షీణస్థితీ కళ్లకు కట్టినట్టుంటుందిసుమీ!"

"నా మాటకేంగాని, వొదినా! నీవు జ్ఞాపకానికి వచ్చినప్పుడల్లా, దేశంలో లంచగొండితనమూ, నల్లబజారూ, మోసమూ ఎంతెంతగా పెరిగిపోయిందో, యింకెంత లావుగా పెరిగిపోతుందో ఊహా కలుగుతూంటుంది."

---

"ఎలా? వట్టిముద్దు! కాముణ్ణి రామచిలుకలా గలంకరించాలి. అప్పుడు ముద్దుపెట్టుకోవాలి.

"కాముడూ! నా కాముడూ" ఆ పిలుపు కంఠంలోనే ఆగిపోయింది.

దూరాన కోడి ప్రతిధ్వనించింది. కట్లు త్రెంచి వైచికొన్నట్టు గభిమని లేచి తన మంచంపక్కలో కూలబడ్డాడు. ఏదో నిశ్చయంతో సాగువారేడు.

మరునాడు సాయంత్రం, ధైర్యంగా అడుగులు వెడుతూ తత్వకీర్తనలాగు ఊలపాడుతూ భుజాన సంచీ ఒకటి సవరించుకొంటూ ఇంటికి వచ్చేడు సన్యాసి ఎక్కడో తిరిగి తిరిగి.

వాని ముఖం తేరిచూచింది కాముడు. భయంకరంగా ఉన్నాయి వాని చూపులు. ముఖకళ ప్రాణువుగా, కఱకుగా తోచింది. అనుమానంగా వాని భుజంమీదికి చూచింది కాముడు.

---

* ఆనంద వాణి

సన్యాసి: (భుజంమీది సంచీ తీసి చేతో పట్టుకొని కాముడుకి చూపిస్తూ) ఇదా? ఇదా? కాముడూ! ఇదా? (సంచిలోకి చేయిపోనిచ్చి (తాటిచుట్టకొకదానిని తీసి) ఇది మన దరిద్ర దేవత కుర్చితాడు. (అది నేలబడవేసి తిరుగా సంచిలో చేయి పెట్టి పైకితీసి) ఇదిగో ఇది దాని ముక్కు చెవులు గోయుటకు సాధనము. (అంటూ వాడియైన మూరెడు అకురాయి నేలబెట్టి తిరుగా సంచిలో చేయి పెట్టితీసి) ఇది నేటినుండీ కాలము మారినదని సూచించుటకు (అని గడియారమొకటి నేలబెట్టి. ఆలోచనతో నేలచూస్తూ కట్టి సంచీ దులిపి మడత పెడుతున్నాడు.)

కాముడుకేం తెలిసిందికాదు. "అయ్యో లేమి వీనిని క్రుంగదీసినది! వీనికి మతి చలించినది. నిజమే దరిద్రమేమి చేయదు? ఏమి చేయింపదు?" అనుకొని ఆమె భయదుఃఖము లాపుకొనుటకో యనునట్లు కన్నులు గట్టిగ మూసికొని లిప్తమాత్రము కన్నులు మూసికొంది మనస్సులోనే. పీడ సోకినదేమో వానికని బిరబిరా వెళ్ళి మిరెపకాయలు రెండు తెచ్చి భర్తకు దిగదుడిచింది.

అది చూచి సన్యాసి: (కతింత సూచించే వెలిసిపోయిన నవ్వుతో) ఓసి వెర్రిదానా! నన్ను పీడ సోకుతుంది. అన్ని పీడలను అవలంబించి తానై కూర్చుందీ లేమి పీడ నా హృదయంపీటగా. నా మాటల కర్థం, ఈ ఉపకరణాల ఉపయోగం తెలియక నీవిలా భయపడుతున్నావు. ముగ్ధవు! అవును! ఈ ముగ్ధత్వమే నన్ను తుపానులోవలె త్రుళ్ళించేస్తూంది. రా! ఇలారా! నా చేరువగా నిలబడు. భయంలేదు. కాముడూ! వడకకు. అదిగో అవతలకు చూడూ!...చూచేవా? (ఆమె తలవెనుకభాగమొకచేతోను, గడ్డమొకచేతోను అప్పటి తన ముఖ కాఠిన్యానికి సరిపడని మార్దవంతో ఆమె తలత్రిప్పి కిటికీలోనుండి బయలు చూడుమన్నాడు.

దూరమునగనున్న దేవాలయ శిఖర మామెకు కానవచ్చినది. ఆమె అట్టె కన్నులు మూసికొని దౌడలు వాయించికొని ఏదో మంత్రపఠనంలాగు మనస్సులో చదువుకుంటూంది.

సన్యాసి: ఎందుకా బొల్లి చనువు!

కాముడు వాని ముఖం చూచి తెల్లబోయింది


కుష్టు ★ బొల్లి

అన్ని రకముల కుష్ఠులకు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్నవి.

మా ఔషధ రాజములే!!

క్రొత్తగా అచ్చువేయబడిన మా తెలుగు పెద్ద కేటలాగులు, 10 భాషలలో ముద్రించియున్న కేటలాగులు, ఆరోగ్యశాస్త్రములు ఉచితము!

రెడ్డి & కో., (రిజిస్టర్డ్) ★ H. O. గోపాలపురం (వయా) తణుకు, తూ. (గోదావరిజిల్లా)

బ్రాంచ్ ఆఫీసులు:

బెజవాడ గాంధీనగరం ★ వాల్తేరు R. S. ★ కటక్ బక్సిబజార్ ★ సికిందరాబాదు 3560 కింగ్సువే

నెల్లూరు కాపువీధి ★ ఫజిల్ నగర్ గోరక్ పూర్

సన్న్యాసి : కాముడూ! ఆ గుళ్ళో ఉన్న వాడు దేవుడేనా?

కాముడు : (భక్తితో లెంపలు వేసికొని) "సంశయాత్మా వినశ్యతి" దేవుడే! ముమ్మాటికీ దేవుడే!

సన్న్యా : మన దరిద్రం పోగొడుతున్నాడు మరి దేవుడు కాకేం? (క్రూరంగా నవ్వేడు)

కాము : ఏమిటంటున్నారు! మీ నడత నాకేమీ అర్థం కాలేదీవేళ. మీ ముఖాలే చూచిన కొలదీ భయం వేస్తూంది నాకు.

సన్న్యాసి (వెంకినవ్వుతో చూపుడు వ్రేలు కిటికీ లోనుండి అవతలకు పొడిచి) చూడు! అదీ!

(కాళ్లను త్రాటిని గుదిగా తగుల్చుకొని ఆ పాడపాటి అసురాయి చేత్తో సవువుగా పట్టుకొని కోయుట నభినయించి) అదీ! అదీ! దారిద్ర్య విచ్ఛేదం! శని కుఠారాడు దైన్యకుఠారం! (అసురాయి ఆళిపిస్తూ ఉరిమేడి మాటలు).

కాము : 'ఆం! ఆం!' అని పడబోయి గోడను ఆనుకుంది.

సన్న్యా : (అలక్ష్యంగా చూస్తూ) లేనిపోని ఆటంకాలను రానీకు. ఈ రాత్రి—ఆ! ఈ రాత్రే! రెండు గంటలన్నగను. ఆ గుడి శిఖరం! అది బంగారం! నీకు తెలుసునా? అది అక్కడుంటే నేం, గనిలోనుంటే నేం, అసలు సృష్టిలో మొదలంటా లేకపోతేనేం? అది ఉపయోగపడాలి! అది సోమరిగా అలా పడిఉండరాదు. సోమరితనం లేమిని తెస్తుందటుకదూ! దానికి కామి రావాలి అనగా నేను దానిని తరిగి తీసికొనివస్తాను, కరిగి అమ్మేస్తాను తిరిగి దారిద్ర్యాన్ని మన గడప త్రొక్కనివ్వను. తెలిసిందా? (గట్టిగా నకిలించి బిరబిరా మీసం త్రిప్పి కొరకొరా చూచేడు)

కాముడు ముక్కుమీద వ్రేలువేసికొని హృదయం చిచ్చంటినట్టు కెంయిమని అరచింది.

సన్న్యా : నీవు మాట్లాడవద్దు! నా సంకల్పం జరిగితీరాలి! తెలిసిందా? పో! నువ్వు లోపలకు పోయి నీ పని చూచుకో! నీకు తెలుపకుండ రహస్యంగా ఏ పనినిగాని నేను చేయలేను కాబట్టి ఈ రహస్యం నీతో చెప్పేను అంతేగాని నీ సలహా కోరలేదు. నన్ను విడచి నాకు చేయి మిగిలినపని ఉంది. పన్నకోవలసిన ఉపాయాలున్నాయి. గుడిపైకెక్క బాకడమంత కష్టమయినపని కాదులే! గుడిమీది బొమ్మలూతగా ఎక్కేస్తాను. మొదట స్తంభం ఎక్కడానికి గుడి చాలు. పులతో

— మనోవ్యాధి —



"అక్కయ్యా! ఇదేమిటి!? ఈ పటంలోని బావ అంత పుష్టిగా, కళకళలాడుతూన్నాడా, మరి బావను చూస్తే ఘాయిలా మనిషిలా ఉన్నాడు!! ఈ బొమ్మ బావదేనా? బావ మందు తింటున్నాడా?!"

"ఆ వ్యాధికి మందు లేదురా తమ్ముడూ! మాకున్న కాస్త భూములన్నీ పోతాయిట, ఇనాందారీ బిల్లట, అదేదో పుట్టిందగ్గర్నుంచి ముందు ముందెలాగ పుట్టేను బలగంతో ఉన్న సంసారం యీడుకురావడమో అన్న బెంగతో మనోవ్యాధి తెచ్చుకొని ఇట్లాగయిపోయారా! ఇహా కాలు గాదు మాసాల్లోన్నే."

---

అసురాయి గుర్తుపరచుకుంటాను. (గడియారం తీసి రెండు గంటలవరకు మ్రోగేటట్టు దాని గంట సవరించి 'కీ' త్రిప్పి కాముడువైపు చూడనయినా చూడకుండా వెళ్లి మంచంమీద పడుకొన్నాడు.

ఒక్క నిమిషములోనే గురక పెట్టి నిద్రపోతున్నాడు.

తిండి! ఎవరికి కార్యదీక్షలో ఆకలి వానికా? కళవళపాటుతో ఆకలి ఆమెకా? భోజనము చెయ్యమని ఆమె భర్తనడగలేదు. ఏమడుగుతుంది? ఆమెకు మతిపోతూంది.

"అయ్యో! ఎంత మంచి పనిమిటి! ఈ యన్నే నిండుగా లేమిని మరచి ఈతని గుణసంపదే ఆహారంగా ఆకలి మరచి వీని నీడే రాజ్యంగా

ధైర్యం మరచి నాకేమని కాలంగడిపికొంటూన్న నా తలమీద నా అమాయికపు ముఖంమీద, నా మంగళ హృదయంమీద మిన్ను విరుచుకొనిపడుతూంది. ప్రకృతిని నిశ్చయమూ, ముఖాన కఠినతా, ఆ సంసిద్ధతా చూస్తే నాకు దానిని వారించే ఉపాయమే తోచలేదు. గడువులేదు. అయ్యో! చేచేతల వానిని ఆ పాపపుటగాధములోనికి త్రోసివేయడమా? అబ్బ! అంతవానికంతటి అధఃపతనమా? సత్యదీక్షగలవాడు భూతదయాపరుడు. ప్రేమఖని నా హృదయేశ్వరుడు నా బహిః ప్రాణం-పాతకమునకు చేతులు సవరించుకొంటూ ఉంటే చూచి నేనూరుకోవడమేనా? ఏంచేయడం? వేణుగోపాలుని గుడిశిఖరం. ఏ పరమభక్తుడు కట్టించేడో దానిని. ఆ భక్తుడు చేసిన పని యేమిటి? అయ్యో! నా భర్త! ఏమి చేస్తున్నాడు! దైవం కంటిలో దుమ్ముకొడుతున్నాడు. అబ్బ! అది తలచుకుంటే గుండె బ్రీలిపోతుంది. పాపం క్షమించుగాక! (లెంపలు వేసికొని) వేణుగోపాలా! పతితపావనా! నా భర్త అమాయికుడు నిష్కల్మష ప్రేమగలవాడు. వానిని వారించి పాపమంటకుండ సంరక్షించు భారము నీది కాదా! నీదే! ఎలాగు సంరక్షిస్తావు? ఏమాత్రము నవకాశంలేదే. ఇక రెండుమూడు గంటలలో పాపాత్ముడై పడిపోతున్నాడధోలోకంలోకి. అయ్యో వెన్నలాంటివాని హృదయం శిలాప్రాయమయిపోయింది. పరమ పవిత్రులమని గర్వించిన దంపతులము, పాపాత్ములమయి లోకకంటకులమయి పోతున్నాం. తెరచికొన్న విదవగహ్వారంతో నామీదికి వస్తూంది పాపదేవత-నాకు కాళ్లు పట్టు తప్పి వడకుతున్నాయి. అమ్మో! అమ్మో! అధోలోకంలోకి పోతున్నాను. కూలిపోవలసిందేనా? నా భర్త! నా ప్రాణనాథుడు! వాని నడ్డుకుందునా? అబ్బ! అంత భయంకరంగా ఉరుముతూన్న ముఖం రాబోయే ప్రళయాన్ని సూచిస్తూంది! చేరలేను..." లేచి కూర్చుంది. వానిముఖంవైపు తేరిచూచి, ముడిగిపోయింది. ఆ ముఖం ఘోరపాతకాల ముద్రగా కనబడుతూంది ఆముదపుదీపపు వెలుగులో! అయ్యో! ఎవరు దిక్కని మంచంమీద కూలబడింది. లేచి గది అంతా కలయతిరిగింది, అక్కడ నిలచింది. ఇక్కడ నిలచింది, తుదగా మంచంమీద "వేణుగోపాలా! వేణుగోపాలా!" అంటూ సొగువాలింది.

రంయిమని నియమితకాలాన్ని సూచిస్తూ గడియారపు గంట మ్రోగింది. సన్యాసి చప్పున లేచి పంచ దులిపి దగ్గరగా కట్టుకొని మొలలో ఆకురాయి గుప్పెటచికొని చేత త్రాటిచుట్ట పట్టుకొని కొలగొట్టినట్టు వెళ్లిపోతున్నాడు వెనుక వీధి తలుపు చేరవేసికొని.

కాముడలా పడుక్కునే భర్త నిష్క్రమణ చూచింది. ముడుచుకొనిపోయింది.

శిఖరం చూచేడు. ఉరికేడు-గుడి సగము ఎత్తున కెగబ్రాకేడు. తుదగా అక్కడ నాగి మీదకు చూచేడు. శిఖరం వానికి కనబడలేదు. క్రిందికి చూచేడు-లోతు చూచి వాని కన్నులు తిరిగినట్టయింది.

ఒక రాతిబొమ్మ తలమీద తన రెండు పాదముల మునువ్రేళ్ళాని, చేతులతో కట్టడపు బొద్దుటంచు పట్టుకొని తానుకూడ గుడిమీది బొమ్మయై లిప్తమాత్రమాగేడలాగు.

కన్నులు విప్పి కలయచూచేడన్ని దెసలా వీలయినంతమట్టుకు. అంతా తెలుపెక్కి అన్ని వస్తువులూ ఉల్లిపొరలోని పటాలలాగు కనబడుతున్నాయి. ఏమిటీవింత! వెలుగు! రెండున్నరకే-ఇంకనూ జాముర్రాత్రికి పైగా ఉండే! వెన్నెలా? కాదే! అమావాస్యరాత్రి!

తూరుపు చూచేడు. క్రూరంగా, వాడిగా, కొనలు చాస్తున్నాయి అరుణ సూర్యకిరణాలు-ఆచ్చటచ్చట సందడి రేగినట్లయింది. దడక్కున వాని హృదయం తెగి కంఠంలోన వ్రేలుతున్నట్టయింది వానికి. కన్నులు గట్టిగా మూసుకున్నాడు. మూర్ఛపడ్డాడో లేదో!

"వదలివేయ్! వదలివేయ్" అని ఏదో వింత శబ్దం వాని చెవులు రెండిటిలోనూ అధికారసూచకంగా అరచినట్టయింది.

సంచలించేడు, వణకేడు. నిలువునా చల్లబడ్డాడు. మంచుముక్కలో ఇరుక్కున్నట్టు పట్టు తప్పిపోతూంది-తప్పింది! తప్పింది.

ఆహా! పండుటాకువలె పట్టుదప్పి సన్యాసి నేల రాలేడు.

... ... ...

కాముడు, గడియారం సరిగా త్రిప్పివేయలేకపోయింది. పాపం! ఒక్క అరగంట ముందయింది.

ANANDAVANI is printed by V. AZIZULLA at Deccan Times Press Madras, and published by V. KALIDAS, at 12 Thambu Chetty Street, Madras.
Editor: V. KALIDAS, Associate Editors: Andra Seshagiri Rao B.A., Mudda Viswanadham.